రోయ్ లే-అవుట్‌లో
40x40 కమర్షియల్ గొడౌన్ గ్రౌండ్ ఫ్లోర్
40x40 ఫస్ట్ ఫ్లోర్
అద్దెకు ఇవ్వబడును
కాంటాక్ట్ నెంబర్లు 9441937973 9440343432
నియర్ జోసెఫ్ కాన్వెంట్, శ్రీకాకుళం.

సంచలన సాయంకాల పత్రిక
# సత్యం
https://www.satyamdaily.net/
గురువారం 3-10-2024
సంపుటి: 20 సంచిక: 163
పేజీలు: 4 వెల: రూ.1

SOLVE ACADEMY
Dwaraka Nagar 3rd Line, Data Pro Apartment 3rd Floor, Visakhapatnam. | Ramakrishna Nagar, Behind RTC Complex, Srikakulam, A.P. - 532001.
SSC CONSTABLES &RRB GROUP -D OUR TARGET
COMPETITIVE EXAMS COACHING!!!
*CRASH COURSE (2 Months) 5000 ₹ Only
JOIN TODAY
• 6 HOURS DAILY CLASSES
• COVER COMPLETE SYLLABUS
• ARITHMETIC/REASONING/GS/GK/ENGLISH
• CHAPTER WISE TESTS
• GRAND TESTS
• COURSE PRINTED MATERIAL
FOR MORE INFORMATION :
75690 89825, 90595 20982
86881 72010, 90300 28181

19th Anniversary
Enjoy with JMR Food
మా సంస్థ 19 సం॥లు విజయవంతంగా పూర్తి చేసుకున్నందుకు మా కస్టమర్ దేవుళ్ళకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు వార్షికోత్సవం సందర్భంగా మా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఇదే అభిమానాన్ని ముందు అందిస్తారని ఆశిస్తూ...
ఆధునీకరించిన వాతావరణంలో
★ టిఫిన్స్: వెజ్ & నాన్‌వెజ్ (7 AM to 11 AM)
(సామాన్యులకు అందుబాటు ధరలలో)
★ సౌత్ ఇండియన్ వెజ్ మీల్స్ ★ ఇండియన్ ★ చైనీస్ ★ తందూరి ★ డిజర్ట్స్
Estd 2005
JMR RESTAURANT
టూ టౌన్ పోలీస్‌స్టేషన్ ఎదురుగా, శ్రీకాకుళం ✆ 83318 23334

ICL COURIER
INTERNATIONAL COURIER & CARGO
విదేశాలకు అతి తక్కువ ధరలో వేగవంతమైన సర్వీసు
» పచ్చళ్ళు » బట్టలు » పిండివంటలు » బుక్స్ » స్వీట్స్ » మెడిసిన్స్ మొదలగునవి పంపించబడును.
- Free Door Step Pickup - World wide Services
- Low Cost & Fastest Delivery - Easy Online Tracking
- Safe & Secure Delivery - Free Box Packing
దూదివారి కోవెల ప్రక్కన, చిన్నబజార్ రోడ్, శ్రీకాకుళం.
9989172822, 9505944472, 9248199493

NOW OPEN
The Eastern Marine Drive In
10% DISCOUNT on 999/- FOR SATYAM SUBSCRIBERS
(A/C) FAMILY RESTAURANT
EAT. PLAY. ENJOY.
INDIAN | CHINESE | BIRYANI | TANDOORI
EASTERN MARINE DRIVE-IN
NH16 Service Road, Kushalipuram, Srikakulam
+91 9652629676 / +91 8555918685
Available On zomato

# సెంచరీకి చేరువలో టమోటా!



## కిలో ₹100



* మరింత పెరిగే అవకాశం
* గత ఏడాదితో పోల్చితే 50 శాతం అదనం
* స్థానిక పంట మరో నెలలో మార్కెట్‌లోకి
* సలసలా కాగుతున్న వంటనూనె

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

రాష్ట్రంలో టమోటా ధర సెంచరీకి చేరువైంది. ఈ నెల ఒకటి.. అంటే సోమవారం నాటికి కేజీ టమోటా ధర రైతుబజారులో రూ.50 ఉండగా, గురువారం రూ.60కి చేరింది. బహిరంగ మార్కెట్‌లో టమోటా కిలో రూ.100 పలుకుతోంది. ఈ ఏడాది టమోటా ధర మూడోసారి సెంచరీ దాటడం విశేషం. జూన్, జూలై నెలల్లో టమోటా ధర బహిరంగ మార్కెట్‌లో రూ.110కి చేరింది. గత ఏడాది అక్టోబర్ 3 నాటికి రైతుబజారులో కేజీ టమోటా రూ.18 ఉండగా, బహిరంగ మార్కెట్‌లో రూ.24కు విక్రయిస్తుండేవారు. ఈ ఏడాది ప్రస్తుతం రూ.100కు చేరవై మరింత ధర పెరిగే అవకాశం ఉందని ఉద్యానవన శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ నెలాఖరు వరకు టమోటా ధరలు అదుపులోకి రావని చెబుతున్నారు. స్థానికంగా పండిస్తున్న టమోటా మార్కెట్‌లోకి రావడానికి మరో నెల రోజులు పడుతుందంటున్నారు. ఈ నెల శుభకార్యాలకు అనువైన రోజులు ఉండడం, భవానీ, అయ్యప్ప మాలాధారణలు ముమ్మరం కావడంతో కూరగాయల్లో ప్రధానమైన టమోటా మరింత గిరాకీ పెరగనుందని వ్యాపారులు చెబుతున్నారు. రైతుబజార్లో ప్రస్తుతం టమోటా ధర రోజుకు రూ.10 చొప్పున పెరుగుతోంది. బహిరంగ మార్కెట్లో డిమాండ్‌ను బట్టి ధర పెంచేస్తున్నారు. బహిరంగ మార్కెట్ కంటే రైతుబజార్లో తక్కువ ధరకు కూరగాయాలు, టమోటా విక్రయించాలి. బహిరంగ మర్కెట్‌లో ధరలను అంచనా వేసి రైతుబజారులో ధరలు నిర్ధారించాలి. టమోటా విషయంలో మార్కెటింగ్ శాఖ అధికారులు అంచనాలు తప్పుతున్నాయి. డిమాండ్‌కు తగ్గట్టుగా సరఫరా లేకపోవడంతో ధరలు పెరుగుతున్నట్టు అధికారులు చెబుతున్నారు.

### దిగుబడి తగ్గడమే...

గురువారం టమోటాలను రైతుబజార్లో విక్రయించడానికి 25 కేజీల కేట్‌ను రూ.1550కి కొనుగోలు చేశారు. మొత్తం 30 కేట్‌లను కొనుగోలు చేసి రైతుబజార్లో రూ.60కి విక్రయించారు. రైతుబజార్‌కు వచ్చిన రెండు గంటల్లోనే అమ్ముడైపోయాయి. ధరలు పెరిగితే టమోటాను విక్రయించడానికి రైతులెవరూ ఆసక్తి చూపించరు. ఎందుకంటే గురువారం 25 కేజీల కేట్‌ను రూ. 1550కి అంటే ఒక కేజీని రూ.62కు కొనుగోలు చేసిన మార్కెటింగ్ అధికారులు వాటిని రూ.60కి విక్రయించారు. ఒక కేట్‌లో రద్దు పోను నికరంగా 24 కేజీలు మాత్రమే విక్రయించడానికి అవకాశం ఉంటుంది. ఈ లెక్కన కేజీపై వ్యాపారులు రవాణా ఛార్జీలతో కలిపి రూ.5వరకు నష్టపోతారు. దీంతో రైతుబజార్‌లో రైతులు, వ్యాపారులు ధరలు పెరిగిన టమోటా, ఉల్లి బంగాళాదుంపలు వంటి వాటిని విక్రయించారు. మార్కెటింగ్ అధికారులే ప్రత్యేక కౌంటర్ పెట్టి నష్టపోతున్న డబ్బులను రీయంబర్స్ చేసి రైతులు, వ్యాపారులతో విక్రయించే ఏర్పాటు చేస్తుంటారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎక్కడా టమోటా పంట అందుబాటులో రాలేదు. మరో నెల రోజుల సమయం పడుతుందని మార్కెటింగ్ శాఖ అధికారులు చెబుతున్నారు. కర్నాటకలోనూ టమోటా పంట దిగుబడి లేదు. ఇతర రాష్ట్రాల నుంచి మదనపల్లి, పలమనేరు మార్కెట్‌కు వచ్చే టమోటాలను సరఫరా చేస్తున్నారు. రాష్ట్రంలో అవసరాల మేరకు దిగుమతి చేసుకోవడానికి ఆశించిన స్థాయిలో దేశంలో టమోటా పంట దిగుబడి గణనీయంగా తగ్గినట్టు అధికారులు చెబుతున్నారు.

### దేశ వ్యాప్తంగా..

అన్ని రాష్ట్రాల్లోనూ టమోటా ధర ఆందోళన కలిగించే స్థాయికి చేరుతుంది. దీంతో దేశ వ్యాప్తంగా టమోటా ధరలు పెరిగాయి. గత నెల రాష్ట్రవ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలు, ప్రతికూల వాతావరణంతో టమోటా పంట పూర్తిగా దెబ్బ తింది. దిగుబడి గణనీయంగా

- మిగతా 3లో



- ఉత్తరప్రదేశ్ బరేలీ న్యాయమూర్తి దివాకర్ విచిత్రమైన తీర్పు
- జ్ఞానవాపి మసీదులో వీడియో తీయడానికి అనుమతి ఇచ్చింది ఈయనే!
- హిందుత్వవాదుల కంటే చురుగ్గా ఆలోచించే న్యాయమూర్తి

# అట్లుంటది మనతోని!

దుప్పల రవికుమార్

లవ్ జిహాద్ పేరు విన్నారు కదా! వేరు వేరు మతాలకు చెందిన వారు ప్రేమించుకుని పెళ్లి చేసుకోవడాన్ని నిషేధిస్తూ, ఈ ప్రేమ వ్యవహారాలలో ముస్లింలను దోషులుగా చూపిస్తూ, కరడుగట్టిన హిందుత్వవాదులు సృష్టించిన ఒక కుట్ర సిద్ధాంతం ఇప్పుడు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం బరేలీ కోర్టులోకి చొరబడింది. ఆ కోర్టుకు ఒక రేప్ కేసు వచ్చింది. ఒక హిందూ అమ్మాయిని తాను హిందువునని నమ్మబలికి లోబరుచుకున్న ముస్లిం కుర్రాడి కేసది. దీనిని లవ్ జిహాద్ కేసుగా పరిగణిస్తూ ఆ న్యాయమూర్తి కుర్రాడికి శిక్ష విధించారు. ఈకేసులో ఎవరూ మతం మారనప్పటికీ, ఉత్తరప్రదేశ్‌లో అమలులో ఉన్న బలవంతపు మతమార్పిడి కేసును ఆ ముస్లిం యువకుడు మహమ్మద్ ఆలింపైన పెట్టనందుకు పోలీసులపై విరుచుకుపడ్డారు ఆ న్యాయమూర్తి రవికుమార్ దివాకర్. వివాదాలకు కొత్తకాని జడ్జి దివాకర్ అక్కడితో ఆగకుండా మరిన్ని ఉద్వేగపూరిత వ్యాఖ్యలు చేశారు. ఒక పద్ధతి ప్రకారం ముస్లిం మగవారు, హిందూ స్త్రీలను బలవంతంగా మతం మార్చడానికి వీలుగా ప్రేమ వల విసిరి లోబరుచుకుంటున్నారని, ఇది లవ్ జిహాద్ కిందకు వస్తుందని, దీనిని అరికట్టాలన్నారు.

ప్రేమ ముసుగులో, మోసపూరితంగా ముస్లిం యువకులు హిందూ స్త్రీలను పెళ్లి చేసుకుని వారిని ఇస్లాం మతంలోకి మారుస్తున్నారని వ్యాఖ్యానించారు. ఇవి ఎలాంటి ఆధారాలు లేకుండా కొన్ని సంవత్సరాలుగా రెండు మతాల మధ్య విభేదాలు సృష్టించడానికి, మతాంతర వివాహాలలో రక్తపాతం సృష్టించడానికి హిందుత్వవాదులు వాడుతున్న వాదనలే కావడం విచారకరం. సెప్టెంబరు 30వ తేదీన ఆయన వెలువరించిన 42 పేజీల తీర్పులో ఇలాంటి వ్యాఖ్యలు అనేకం చేసారు. 'ఒక అంతర్జాతీయ కుట్ర ప్రకారం మన దేశ మీ్మద ఒక నిర్దిష్ట మతం ఆధిపత్యం సంపాదించడానికి ఎక్కుపెడుతున్న జనాభా యుద్ధంలో ఇది ఒక భాగం' అని అందులో పేర్కొన్నారు. ఇలాంటి లవ్ జిహాద్‌ల ద్వారా జరిగే మతమార్పిళ్లను కేంద్ర ప్రభుత్వం ఆపలేకపోతే ఈ దేశం దారుణ విపరిణామాలను ఎదుర్కొంటుందని ఆ తీర్పులో రాసుకొచ్చారు. ఈ మతమార్పిళ్ల ముఠా ముస్లిమేతరులైన గిరిజనులు, దళితులతో పాటు వెనుకబడిన తరగతులకు చెందిన యువతులను లక్ష్యంగా చేసుకుని, రకరకాలుగా లోబరుచుకుంటున్నారని, బ్రెయిన్ వాష్ చేస్తున్నారని, మానసికంగా వత్తిడి చేసి, మతం మారుస్తున్నారని, పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లాంటి పరిస్థితులు ఈ దేశంలో తయారుచేస్తున్నారని జడ్జి దివాకర్ అన్నారు. లవ్ జిహాద్‌లకు విదేశీ నిధులు అందే వీలును కొట్టిపారేయలేమన్నారు. ఈ దేశ ఐక్యతకు, సమగ్రతకు, సార్వభౌమాధికారానికి ఈ చట్టవ్యతిరేకమైన మత మార్పిడులు తీవ్ర విఘాతం కలిగిస్తాయని ఈ తీర్పులో వ్యాఖ్యానించారు.

### ఇంతకుముందూ వివాదాస్పద తీర్పులే

ఇదే ఏడాది మొదట్లో ఈయన వార్తల్లోకి ఎక్కడానికి కారణం ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనథ్‌ను 'ఆధునిక తాత్విక చక్రవర్తి' అని పొగిడి, ఈ దేశంలో మతపరమైన దాడులు జరిగినప్పుడు రాజకీయ పార్టీలు ముస్లింలను బుజ్జగించడాన్ని ఖండించారు. ఈ వ్యాఖ్యలను తరువాత అలహాబాద్ హైకోర్టు తీవ్రంగా పరిగణించింది. చేయకూడని రాజకీయ వ్యాఖ్యానంగా అభివర్ణిస్తూ, న్యాయమూర్తి తన వ్యక్తిగత అభిప్రాయాలను ఇలా తీర్పులలో ఇమడ్చడాన్ని నిరసించింది. ఇదే దివాకర్ 2022లో వారణాసి కోర్టులో న్యాయమూర్తిగా ఉన్నప్పుడు జ్ఞానవాపి మసీదులో వివాదాస్పదమైన తీర్పునిచ్చారు. సీనియర్ డివిజన్‌లో సివిల్ జడ్జిగా ఉండగా, కొంతమంది హిందుత్వవాదులు అక్కడి చెరువులో శివలింగం ఉందని కోర్టుకొస్తే, మొఘలుల కాలంనాటి మసీదులో కొంత భాగాన్ని మూసివేయమని ఉత్తర్వులిచ్చారు. ఆ సమయంలోనే కోర్టు నియమించిన కమిషనర్ సాయంతో మసీదులోపల వీడియో తీయడానికి అనుమతినిచ్చింది ఈయనే. మసీదు పడమటి గోడను ఆనుకుని మాతా శృంగార దేవి ఆలయం ఉందని, అక్కడ నిత్యపూజకు అనుమతివ్వమని అదే హిందుత్వవాదులు డిమాండ్ చేశారు.

బరేలీ కేసులో అయితే నిందితుడు ఆలింను ఐపిసి సెక్షన్ 376 (2) కింద ముద్దాయిని చేసారు. అతడి తండ్రి సాబిర్‌కు ఐపిసి సెక్షన్ 504కింద రెండేళ్ల కఠిన కారాగార శిక్ష విధించారు. ఓ యువతి ఫిర్యాదుమేరకు 2023లో ఈ కేసు ఎఫ్ఐఆర్ నమోదయింది. ఆనంద్ అనే పేరుతో పరిచయమైన ఆలిం తనతో అనేకమార్లు శారీరకంగా కలిసాడని, గర్భవతి అయ్యాక వారింటికి వెళ్లినపుడు అతడు ముస్లిం అని తనకు తెలిసిందని, 2022లో తన నుదుటిపై సిందూరం పెట్టి తనను పెళ్లి కూడా చేసుకున్నాడని, తరువాత కాలంలో తనను మతం మారమని బలవంతం చేసారని ఆ యువతి అప్పట్లో పోలీసులకు ఫిర్యాదు చేసింది. తీరా కేసు 2024లో కోర్టుకు వచ్చేటప్పటికి ఆ యువతి అసలు విషయం బయటపెట్టింది. తన తల్లిదండ్రులు, మత పెద్దల బలవంతం మీద తాను అలా ఫిర్యాదు చేసినట్టు అంగీకరించింది. ఈ కీలక వ్యాఖ్యలను జడ్జి దివాకర్ పట్టించుకోలేదు సరికదా, కోర్టులో ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆలిం బలవంతంగా ఇప్పించాడని నమ్మారు. తల్లిదండ్రులకు 'దూరంగా ఉన్న' ఆ యువతి ఖరీదైన ఆండ్రాయిడ్ ఫోన్, దుస్తులతో కోర్టుకు రావడాన్ని ప్రశ్నించారు. ఆలిం ఇప్పటికీ ఆర్థికంగా సహాయపడుతున్నాడని వ్యాఖ్యానించారు.

జడ్జి దివాకర్ ఈ తీర్పు ప్రతులను బరేలీ ఎస్పీ కార్యాలయానికి ఒక కాపీ పంపించి, అన్ని పోలీస్ స్టేషన్లకు సమాచారం చేరవేయమని ఆదేశించారు. యుపి చట్టవ్యతిరేక మత మార్పిడి నిషేధ చట్టం 2021ని అనుసరిస్తూ తమ పరిధిలో నమోదైన కేసుల పరిష్కారానికి ఈ తీర్పు తోడ్పడగలదని అందులో హితవు పలికారు. తమ రాష్ట్రం రూపొందించుకున్న చట్టాలను పకడ్బందీగా అమలు చేయడానికి ఈ తీర్పు ఎంతగానో సహకరిస్తుందని, అందుకుగాను ఈ తీర్పు ప్రతులను ఆ రాష్ట్ర డిజిపి దొరవారికి, హోం శాఖ కార్యదర్శికి, ఇతర పెద్దలకు పంపించాలని కూడా కోరారు.

### కొసమెరుపు

కరడుగట్టిన మతోన్మాద హిందుత్వవాదులు ముస్లింలపై అనవసర ద్వేషం పెంచడానికి సృష్టించిన ఈ లవ్ జిహాద్ పదం ఇప్పుడు మెయిన్‌స్ట్రీం మీడియా కూడా వాడుతోంది. ఎలాంటి న్యాయపరమైన పునాది లేని ఈ పదానికి గుర్తింపు లేదు. ఆ మతమార్పిడి నిషేధ చట్టంలో కూడా ఎక్కడా ఈ పదం వాడబడలేదు. కాని తన 42పేజీల తీర్పులో జడ్జి దివాకర్ ఈ పదం అనేక పర్యాయాలు వాడడం విడ్డూరం. చాలా విచిత్రమైన విషయం ఏమిటంటే ప్రయాగరాజ్‌కు చెందిన ఒక లాయర్ ఈ మత మార్పిడి నిషేధ చట్టపు రాజ్యాంగబద్ధతపై ఉత్తరప్రదేశ్ సర్వోన్నత న్యాయస్థానంలో 2021లో ఒక కేసు వేసారు. అప్పుడు ఇదే ఆదిత్యనాద్ ప్రభుత్వం అలహాబాద్ హైకోర్టుకు సమర్పించిన ఒక అఫిడవిట్‌లో ఈ లవ్ జిహాద్ పదం తమ చట్టంలో ఎక్కడా వాడలేదని స్పష్టంగా చెప్పింది. ఈ చట్టం కేవలం మతాంతర వివాహాల పైనే కాకుండా ఇతర అనేక రూపాలలో జరుగుతున్న బలవంతపు మత మార్పిడి గురించి పట్టించుకుంటుందని చెప్పారు.

• ఎడిటోరియల్

# చదివిన వాడజ్ఞుండగు

దేశ ఔన్నత్యానికి ప్రతీక అయిన భిన్నత్వంలో ఏకత్వం, లౌకికత అంటే పడని పాలకుల కనుసన్నల్లో తయారైన ఈ విద్యావిధానం రానున్న రోజుల్లో భావిభారత విద్యార్థిని మతతత్వంలో మూఢత్వంలో మునిగి తేలేలా చేస్తుంది. ఇందుకు అనుగుణంగా కేంద్రమే చరిత్రను పూర్తిగా వక్రీకరించే పనికి పూనుకుంది. ఇప్పటి దాకా ఉమ్మడి జాబితాలో ఉన్న విద్య ఇకపై కేంద్ర ప్రభుత్వ పెత్తనంలోకి వెళ్లనుండడంతో రాష్ట్రాల హక్కులకు భంగం కలుగనుంది. ఇక మనం 'చదువని వాడజ్ఞుండగు' అనే పోతన పద్యాన్ని 'చదివిన వాడజ్ఞుండగు' అని తిరగేసి చదువుకోవాలి. మతపరమైన, మనువాద భావజాలంతో విద్యావ్యవస్థను కలుషితం చేసే కుట్రలు వేగం పుంజుకుంటున్నాయి. పురాణాలు, వేదాలు, జ్యోతిష్యం, హస్త సాముద్రికం, చిలుక జ్యోస్యాలు వంటివి ప్రవేశపెట్టి, విద్యార్థుల మెదళ్లను వికసించకుండా మూఢత్వాన్ని నింపుతుంటే ఇక శాస్త్రీయభావాలకు చోటుందా? విద్యా ప్రగతికి బాటుంటుందా?! తాజాగా 'మహర్షి పాణిని సంస్కృతం, వేద విశ్వవిద్యాలయం' కాన్వకేషన్‌లో పాల్గొన్న ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. 'ఇంజనీర్లు, శాస్త్ర వేత్తలు సంస్కృతాన్ని చాలా ఇష్టపడతారు. ఇది కంప్యూటర్ల భాషకు సరిపోతుంది. కృత్రిమ మేధస్సు నేర్చుకునే వారు దానిని నేర్చుకుంటారు. గణన కోసం సంస్కృతాన్ని ఎలా ఉపయోగించవచ్చనే దానిపై చాలా పరిశోధనలు జరుగుతున్నాయి' అని సెలవిచ్చారు. సాక్షాత్తు ఇస్రో చైర్మనే ఇలా మాట్లాడితే విద్యార్థులకు సైన్స్ మీద నమ్మకం ఎలా కలుగుతుంది? అసలు ఇలాంటి వ్యక్తికి ఒక్కక్షణమైనా ఆ పదవిలో కొనసాగే అర్హత ఉందా? డెబ్భైఐదేండ్లుగా స్వాతంత్ర్య దేశంలో మనశక్తిని మనం పెంచుకోవటానికి, సాధికారతను సాధించుకోవటానికి, సొంత ఆలోచనతో శాస్త్రసాంకేతిక రంగంలో, పరిశోధనలో ప్రగతిని పొందేందుకు తగిన విద్యను మలచుకునేందుకు నిదానంగానైనా కొన్ని అడుగులు పడ్డాయి. కానీ, గత దశాబ్దకాలంగా పరిశోధనలో ఒక్క ముందడుగు లేదు. ప్రపంచానికి భారతదేశం ఆదర్శమనే ప్రచారాలకైతే తక్కువేం లేదు గానీ, దాని వెనకాల ఉన్న చేదునిజాలివి. ఢిల్లీ విశ్వవిద్యాలయం(డియూ) పాలక మండలి గతవారం రోజులుగా తీసుకుంటున్న నిర్ణయాలు విద్యావేత్తలను, మేధావులను విస్మయానికి గురి చేస్తున్నాయి. మొన్నటి వరకు కర్నాటక పయనించిన బాటలో నేడు డియూ నడుస్తోంది. భారత రాజ్యాంగ నిర్మాత 'అంబేద్కర్ ఫిలాసఫీని', స్వాతంత్ర్యోద్యమ కాలంలో దేశభక్తిని పాదుకొల్పిన 'సారే జహాసే అచ్చా' గీత రచయిత ఇక్బాల్‌కు సంబంధించిన 'మోడ్రన్ ఇండియన్ పొలిటికల్ థాట్' అనే చాప్టర్‌ను పొలిటికల్ సైన్స్ నుంచి తొలగింపు నిర్ణయం తీసుకుంది. 'హిందూత్వపై అధ్యయన కేంద్రం', 'దేశ విభజనపై అధ్యయన కేంద్రం' ఏర్పాటుకు యూనివర్సిటీ అకడమిక్ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. అంతేకాకుండా రాజనీతి శాస్త్రం కోర్సులో ఉన్న మహాత్మాగాంధీ జీవితం, ఆలోచనలపై ఉన్న పాఠ్యాంశాన్ని తొలగించి కరడుకట్టిన హిందూత్వవాది సావర్కర్ పాఠానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఇది అత్యంత దారుణమైన గర్హనీయమైన నిర్ణయం. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలకు అనుగుణంగా యూనివర్సిటీలు కాషాయరంగు పులుముకుంటున్నాయనడానికి ఇంతకంటే నిదర్శనం ఇంకేం కావాలి? శాస్త్రీయ విద్యావిధానం అమలుకై విద్యావ్యవస్థలో సమూల మార్పులు రావాలని అందరం ఏన్నో ఏళ్లుగా ఆశిస్తున్నాం. దీనిని అదనుగా తీసుకున్న బీజేపీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం పేరుతో అత్యంత లోపభూయిష్టమై విద్యావిధానం అమలుకు పూనుకుంది. దీనికి విద్యావేత్తల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైనా లెక్కచేయకుండా అమలు చేయాలని రాష్ట్రాలపై తీవ్రమైన ఒత్తిడి తెస్తోంది. నూతనత్వం పేరుతో మధ్యయుగాల నాటి విద్య మళ్లీ రాజ్యమేలబోతోంది. ప్రధాని మొదలుకొని వర్సిటీల ఉపకులపతుల దాకా మూఢత్వంలో కూరుకుపోతున్నారు. తాజాగా ఆ కోవలోకి ఇస్రో కూడా చేరిపోతే అది 21 శతాబ్దపు అత్యంత విషాదం. దేశ ఔన్నత్యానికి ప్రతీక అయిన భిన్నత్వంలో ఏకత్వం, లౌకికత అంటే పడని పాలకుల కనుసన్నల్లో తయారైన ఈ విద్యావిధానం రానున్న రోజుల్లో భావిభారత విద్యార్థిని మతతత్వంలో మూఢత్వంలో మునిగితేలేలా చేస్తుంది. ఇందుకు అనుగుణంగా కేంద్రమే చరిత్రను పూర్తిగా వక్రీకరించే పనికి పూనుకుంది. ఇప్పటిదాకా ఉమ్మడి జాబితాలో ఉన్న విద్య ఇకపై కేంద్ర ప్రభుత్వ పెత్తనంలోకి వెళ్లనుండడంతో రాష్ట్రాల హక్కులకు భంగం కలుగనుంది. హిందుత్వ నినాదాలైన 'ఒకే దేశం-ఒకే జాతి- ఒకే మతం-ఒకే దేవుడు-ఒకే భాష..' వరుసలోకి ఒకే విద్య కూడా చేరబోతోంది. అంటే కాషాయీకరణకు మార్గం సుగమం అవుతోంది. ప్రగతిశీల భావాలను అడ్డుకుంటూ విశ్వవిద్యాలయాలకు నిధుల్లో కోతలు పెడుతోంది. విద్య కాషాయీకరణ, మతోన్మాద ధోరణులు పెచ్చరిల్లుతున్న క్రమంలో నూతన విద్యావిధానాన్ని ప్రవేశపెడుతోంది. మరింత హీన సంస్కృతిని పెంచి, విద్యను అంగడి సరుకుగా మారుస్తోంది. ఒక ప్రగతిశీల రాజ్యం అవతరణకు శాస్త్రీయ దృక్పథం గల ప్రజలు అవసరం. అందుకే శాస్త్రీయ పురోగతిని సాధించడం మన రాజ్యాంగ లక్ష్యాలలో ఒకటిగా నిర్దేశించుకున్నాం. కానీ ఏడున్నర దశాబ్దాలుగా ఈ లక్ష్యానికి చేరువకావడానికి సాగుతున్న ప్రయత్నాలన్నింటికీ ఇప్పుడు ప్రమాదమేర్పడింది. ఆ ప్రమాదం నుండి తప్పించుకోవటానికి మనకున్న మార్గం దాన్ని ఓడించడమే.



బాహ్యప్రపంచం కంటపడకుండా నిజాన్ని దాస్తూ తాననుకున్న రాక్ గార్డెన్‌ను నిర్మించాలనుకున్న పిచ్చిమాలోకం నెక్ చాంద్ సైనీ. కానీ దాస్తే దాగేదా నిజం..? అంతేగా..? ప్రభుత్వం ఒక దశలో ఏకంగా ఆ గార్డెన్‌నే ధ్వంసం చేయాలని నిర్ణయించింది. కానీ సైనీ ఎంత ఎర్రిమాలోకమైనా చూపరులను కట్టిపడేసేలా అద్భుతంగా తీర్చిదిద్దిన ఉద్యానవన ఇంజనీరింగ్ నిర్మాణశైలి మెజార్టీ ప్రజాభిప్రాయం మేరకు ప్రభుత్వమే వెనుకడగేసింది. ఇవాళ దేశంలోనే అద్భుతమైన రాక్ గార్డెన్‌గా అవతరించింది. ఏకంగా ఆయనకు పద్మశ్రీ పురస్కారాన్ని అందించేంత గొప్ప మాలోకంగా పరిచయం చేసింది.



## తరిమేయాలని చూశారు.. గార్డెన్ చూశాక

# పద్మశ్రీతో సత్కరించారు!

వృత్తి ప్రభుత్వ ఇంజనీరింగ్ విభాగంలో రోడ్ ఇన్‌స్పెక్టర్.. కానీ ప్రవృత్తి మాత్రం రోజూ ఉద్యోగం కాగానే ఇదిగో ఇవాళ భారతదేశంలోనే ఓ అద్భుతమైన రాక్‌గార్డెన్‌గా చెప్పుకునే చండీగఢ్‌లోని ఈ ఉద్యానవన నిర్మాణం. పుట్టింది నాటి పంజాబ్ రాష్ట్రంలో, ప్రస్తుతం పాకిస్థాన్‌లో ఉన్న బెరియన్ కలాన్ అనే గ్రామంలో. భారత విభజన సమయంలో భారత్‌కు వచ్చేసింది నెక్ చాంద్ సైనీ కుటుంబం. అయితే చాంద్ రూపుదిద్దిన రాక్ గార్డెన్‌ను 1973లో ఎస్.కే.శర్మ అనే అధికారి గుర్తించారు. అటవీస్థలంలో ఎలాంటి అనుమతి లేకుండా చాంద్ నిర్మించిన రాక్ గార్డెన్ అక్రమ నిర్మాణమని కూల్చేయాలని అప్పటి ప్రభుత్వం కూడా దాదాపు ఓ నిర్ణయానికి వచ్చేసింది. కానీ రాక్‌గార్డెన్ నిర్మాణానికి ఎంత కృషి చేశాడో.. ప్రజాభిప్రాయ సేకరణకూ అంతే కష్టపడి అదే ప్రభుత్వం చేత అదో గొప్ప పర్యాటక స్థలం కాగలదని గుర్తించేలా చేసి ఒప్పించాడు. అలా 1975లో అధికారికంగా చండీగఢ్‌లోని రాక్ గార్డెన్‌ను గుర్తించిన అక్కడి ప్రభుత్వం 1976 నుంచి దాన్ని పర్యాటకుల సందర్శనార్థం ప్రారంభించింది.

అయితే చాంద్ నిర్మించిన ఈ ఉద్యానవనం ఒక రూపు దిద్దుకోవడం వెనుక ఆయన 18ఏళ్ల శ్రమ, కృషి ఉన్నాయి. 1957లో 12 ఎకరాల స్థలంలో నిర్మించిన ఈ రాక్ గార్డెన్ ఇప్పుడు సుమారు నలభై ఎకరాలకు విస్తరించింది. నెక్ చాంద్ సైనీ కృషికి ఆ తర్వాత మరో 50 మంది శ్రామికులూ ఆయనకు బాసటగా నిలవడంతోనే ఈ అద్భుత నిర్మాణం ఆవిష్కృతమైంది. తానుండేందుకు ఓ రాతి పలకల గూటిని ఇంటిలా నిర్మించుకుని అక్కడే ఉంటూ.. అక్కడే తింటూ.. అక్కడే పడుకుంటూ.. అలా సైనీ కన్న కలే చండీగఢ్‌లో సుఖ్నా సరస్సుకు సమీపాన ఉన్న నేటి నెక్ చాంద్ ఉద్యానవనం. చాంద్ తన రాక్ గార్డెన్ నిర్మాణంలో పెద్ద పెద్ద రాళ్లతో పాటే.. గాజువస్తువులు, గాజులు, టైల్సు, సిరామిక్ కుండలు, సింకులు, విద్యుత్ వ్యర్థ పదార్థాలు, క్షౌరశాలల్లో కత్తిరించిన జుట్టు, ఖాళీ సీసాలు, పెంకులు ఇలా కాదేదీ గార్డెన్‌కు అనర్హమన్న రీతిలో ముడి పదార్థాలను వాడి ఒక అందమైన రాక్ గార్డెన్ నిర్మాణం చేశాడు. తనకున్న ఇంజనీరింగ్ నైపుణ్యంతో దేశానికే తలమానికం చేసిన ప్రత్యే'కథ'య్యాడు నెక్ చాంద్ సైనీ.

ఇవాళ కన్నులపండువలా కనిపించే చండీగఢ్ రాక్ గార్డెన్ నిర్మాణానికి మొదటి ఏడేళ్లు ఆయన ఉద్యోగ విధులు ముగిసిన అనంతరం.. కొండల దిగువన తిరుగుతూ.. పక్షులు, వివిధ రకాల జంతువులు, మనుషుల ఆకారాలను పోలి ఉన్న రాళ్లను గుర్తించి.. తన సైకిల్‌పై తీసుకువచ్చేవారు. అవన్నింటినీ 20వేల కళాకృతులుగా చూపు తిప్పుకోలేనంత అందంగా రూపుదిద్ది.. 12 ఎకరాల్లో నాట్యకారులు, సంగీత వాద్యకారులు, వివిధ జంతువులు, రాతి మేడలు, తోరణాలు, జలపాతాలు, సింహాసనాలు, కళారూపాలతో విస్తుగొలిపే రీతిలో ఏకంగా మానవ ప్రతిసృష్టే చేశాడు సైనీ.

ఒక సన్నటి దారి గుండా వెళ్తుంటే.. ముందర ఏమి వస్తుందో తెలియని ఉద్విగ్నతతో.. మరొక్క క్షణం ఆగితే.. కళ్ల ముందు మరో అద్భుత ప్రపంచం ఆవిష్కరించే రీతిలో అడుగడుగునా అబ్బురపర్చేలా ఈ రాక్‌గార్డెన్‌ను నిర్మించాడు. ఒకే ఒక్క మనిషి ఇంత గొప్ప అద్భుతాన్ని సృష్టించగలడా..? ఏమా ఊహ అనేట్టుగా ఓ దృశ్యకావ్యంలా నిలుస్తోంది నేటికీ చండీగఢ్ రాక్‌గార్డెన్. ప్రభుత్వానికి తెలవకుండా ఓ అటవీ ప్రాంతంలో ఓ ఉద్యానవనాన్ని నిర్మించాలన్న నెక్ చాంద్ సైనీ పిచ్చిసంకల్పమేంటోగానీ.. ఆ రాక్ గార్డెన్ కూల్చాలనుకుని నిర్ణయించుకున్నాక.. తిరిగి దాన్ని ఓ పర్యాటక కేంద్రంగా ప్రకటించి అదే సైనీ అద్భుత ఇంజనీరింగ్ నైపుణ్యాన్ని గుర్తించి.. ప్రభుత్వం 1984లో పద్మశ్రీ ప్రసాదించింది. సదరు చాంద్ సైనీ లాంటివాళ్లవెన్నో కథలు ఇలా సరదాగా చెప్పుకుంటే కూసింత ఆసక్తికరం కూడా!

- రమణ కొంటికర్ల

# కొండా సురేఖ ఉపసంహరణ.. ఎవరికి కావాలి?!

మంత్రి కొండా సురేఖ హీరోయిన్ సమంతపై చేసిన వ్యాఖ్యలని ఉపసంహరించుకున్నారు. తన వ్యాఖ్యల ఉద్దేశం మహిళల పట్ల ఒక నాయకుడి చిన్నచూపు ధోరణిని ప్రశ్నించడమే కానీ.. సమంత మనోభావాలను దెబ్బతీయడం కాదన్నారు. స్వయం శక్తితో ఆమె ఎదిగిన తీరు తనకు కేవలం అభిమానం మాత్రమే కాదు.. ఆదర్శం. తన వ్యాఖ్యల పట్ల సమంత కానీ, ఆమె అభిమానులు కానీ మనస్తాపానికి గురైనట్లయితే బేషరతుగా ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నట్లు చెప్పారు. అన్యధా భావించవద్దని' ట్వీట్ చేశారు.కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. బిఆర్ఎస్ నాయకుడు కేటీఆర్‌ను విమర్శించే క్రమంలో సమంత, నాగచైతన్య విడాకులని ప్రస్తావించడం, అక్కినేని కుటుంబ పరువుని దిగజార్చేలా ఆమె చేసిన వాఖ్యలపై సర్వాత్ర నిరసన వ్యక్తమైయింది. కొండా సురేఖ వ్యాఖ్యలను అక్కినేని కుటుంబం, సమంత ఖండించారు. మంత్రి వ్యాఖ్యలపై చిత్ర పరిశ్రమలోని నటీనటులు స్పందిస్తున్నారు. 'వ్యక్తిగత జీవితాలను తీసుకురావడం దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ఠ. బాధ్యతారాహిత్యంగా చిత్ర పరిశ్రమపై నిరాధార ప్రకటనలు చేయడం నిజంగా బాధాకరం. నిర్లక్ష్యపూరిత ప్రవర్తనను మన సమాజం ఎట్టి పరిస్థితుల్లోనూ హర్షించదు' అని ఎన్టీఆర్ పేర్కొన్నారు. "రాజకీయ నాయకులు అర్థంపర్థంలేని వ్యాఖ్యలు చేయడం చూస్తుంటే అసహ్యం వేస్తోంది. సమాజంపై చెడు ప్రభావాన్ని చూపే ఇలాంటి చర్యలను అంతా ఖండించాలి"అని నాని ట్వీట్ చేశారు. వీరితో పాటు అనేక మంది సినీ ప్రముఖులు కొండా సురేఖ వాఖ్యాలని ఖండించారు. అటు ప్రజల దగ్గర నుంచి కూడా నిరసన గళం వినిపిస్తోంది. ఎవ్వరూ కొండా సురేఖ మాటల్ని సమర్ధించలేకపోతున్నారు. భాధ్యతగల మంత్రి పదవిలో వుండి ఇంత అసహ్యంగా ఎలా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఆమె నిర్లక్ష్యపూరిత ప్రవర్తనను తప్పుపట్టారు. దీంతో తన తప్పుని గ్రహించిన కొండా తన వ్యాఖ్యలని బేషరతుగా వెనక్కి తీసుకున్నారు. అయితే కొండా సురేఖ ఉపసంహరణ స్టేట్మెంట్ లో స్పష్టత లేదు. ఆమె కేవలం సమంత పేరునే ప్రస్థావించారు. నిజానికి ఆమె చేసిన వాఖ్యలు నాగర్జున వ్యక్తిత్వాన్ని చాలా చులకనగా చిత్రీకరించాయి. కానీ కొండా మాత్రం కేవలం సమంతకే తన మాటలు బాధించాయనే రీతిలో స్పందించారు. పైగా ఆమె మీడియా ముఖంగా ఓ వీడియో బైట్ రూపంలో అడ్డగోలుగా నీచమైన ఆరోపణలు చేసి, ఇప్పుడు ట్విట్టర్ లో ఉపసంహరణ అనడం తగదు. ప్రెస్ మీట్ పెట్టి అందరికీ తెలిసేలా అక్కినేని కుటుంబానికి, సమంతకి క్షమాపణలు కోరాలనేది పబ్లిక్ డిమాండ్.

- తెలుగు 360.కామ్ సౌజన్యంతో...



సోనమ్ కపూర్ పరిచయం అవసరం లేదు. ధనుష్ సరసన రాంజానా లాంటి జాతీయ అవార్డ్ చిత్రంలో నటించిన సోనమ్ పలు సినిమాల్లో అవార్డ్ విన్నింగ్ ప్రదర్శనలతో ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసింది. ఇటీవల సోనమ్ సినిమాలను తగ్గించి తన బిజినెస్‌మేన్ హబ్బీతో కలిసి విదేశాల్లో నివసిస్తోంది. అయినా సోషల్ మీడియాల్లో నిరంతరం తనదైన ఫ్యాషన్ సెన్స్ తో హాట్ టాపిక్ గా మారుతూనే ఉంది. తాజాగా సోనమ్ గోల్డ్ కలర్ స్కర్ట్ సూట్‌లో మెరిసిపోయింది. ఈవెంట్లో మెరిసే కోచర్ స్కర్ట్ సూట్‌లో కనిపించగా.. ఇది తమరా రాల్ఫ్ 2024 కలెక్షన్ నుండి ఎంపిక చేసుకున్న డిజైనర్ లుక్. దీనికి గొలుసు అలంకరణ.. మోకాళ్ల వరకు ఉన్న దుస్తులకు గోల్డ్ షేడ్స్‌లో ఉన్నాయి. తన అలంకరణకు తగ్గట్టుగా బంగారు నగలతోను అలంకరించుకుంది. చంకీ చైన్ స్టేట్‌మెంట్ గోల్డ్ నెక్లెస్ పెద్ద స్టడ్ చెవిపోగులతో సోనమ్ ఒద్దికగా కనిపించింది. ఈ లుక్‌ని డిజైన్ చేసినది ఇంతకీ ఎవరు? అంటే.. మరెవరో కాదు.. ప్రముఖ నిర్మాత, సోనమ్ సోదరి రియా కపూర్ ఈ లుక్‌ని డిజైన్ చేసింది. ప్రస్తుతం ఇది అంతర్జాలంలో వైరల్‌గా మారింది.

## గోల్డ్ స్కర్ట్ సూట్ స్టన్నింగ్



సోనమ్ లుక్‌కి రియాక్షన్స్ ఒక రేంజులో ఉన్నాయి. ఈ లుక్ అద్భుతంగా ఉందంటూ నటి భూమి పెడ్నేకర్ వ్యాఖ్యానించారు. సోనమ్ భర్త, వ్యాపారవేత్త ఆనంద్ అహూజా "వైల్డ్" అని రాశారు. సోనమ్ లుక్‌పైనా, రియా పోస్ట్‌పైనా ఒక అభిమాని వ్యాఖ్యానించాడు. ఫ్యాషన్ ఐకాన్.. ఫ్యాషన్ క్వీన్ అని కొందరు వ్యాఖ్యానించారు. స్కర్ట్ సూట్ లాయలిస్ట్‌లుగా మారుతున్న అనేక మంది ప్రముఖుల్లో సోనమ్ ఒకరు .. బ్లేజర్+స్కర్ట్స్ కాంబినేషన్‌తో సోనమ్ ప్రత్యేకంగా ఉందని పలువురు ప్రశంసించారు.

- తుపాకి.కామ్ సౌజన్యంతో

టాలీవుడ్ హీరోయిన్ సమంతపై తెలంగాణ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై ఆర్కే రోజా స్పందించారు. అక్కినేని నాగార్జున కుటుంబం పైనా, ప్రత్యేకించి టాలీవుడ్ హీరోయిన్ సమంతపైనా చేసిన జుగుప్సకరమైన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సురేఖకు కీలక ప్రశ్న సంధించారు రోజా. ఈ సందర్భంగా... కొండా సురేఖపై బీఆరెస్స్ అనునయులు చేసిన పోస్టులను సమాజం వ్యతిరేకించిందని.. ఆ సందర్భంగా తీవ్ర ఆవేదనకు గురైన ఆమె అంతకంటే హేయమైన వ్యాఖ్యలను తోటి మహిళపై చేయడానికి ఆ మనస్సు ఎలా అంగీకరించింది అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా మీకు మీ ప్రత్యర్థులకు ఉన్న రాజకీయ వివాదాల్లోకి సంబంధం లేని మహిళను తీసుకురావడం దుర్మార్గం అని.. ఆ పని మహిళే చేయటం మరింత బాధిస్తోందని.. ఇలాంటి వేదనాభరిత పరిస్థితి నుంచి అక్కినేని నాగార్జున కుటుంబం, సమంత మనోధైర్యంతో అధిగమిస్తుందని ఆశిస్తున్నట్లు రోజా ఎక్స్ వేదికగా స్పందించారు.



# సెంచరీకి చేరువలో టమోటా

(మొదటిపేజీ తరువాయి)

తగ్గి డిమాండ్‌పెరిగింది. దీంతో టమోటా ధర రోజురోజుకు పైపైకి ఎగబాకుతోంది. గత ఏడాది జూలై 12న మదనపల్లి మార్కెట్‌లో క్వింటా టమోటా ధర రూ.16వేలు పలికింది. అంటే హోల్‌సేల్ మార్కెట్‌లోనే కిలో ధర రూ.160 అన్నమాట. ఆ సమయానికి జిల్లాలో రైతుబజారులో సాధరణ రకం రూ.100 పలికింది. ఈ ఏడాది జూలై 11న క్వింటాల్ టమోటా ధర రూ.500-750 పలికింది. ఆ లెక్కన మదనపల్లిలో కేజీ రూ.5 నుంచి 7.50 పడింది. శ్రీకాకుళం రైతు బజార్లో రూ.44కు విక్రయించారు. గురువారం నాటికి మదనపల్లిలో క్వింటా టమోటా ధర గ్రేడ్‌ను బట్టి రూ.1200 నుంచి రూ.1950 పలికింది. ఈ లెక్కన మదనపల్లిలోనే టమోటా కిలో రూ.12 నుంచి రూ.19.50 పడింది. ఈ నెల ఒకటిన మదనపల్లిలో క్వింటాల్ టమోటా రూ.450 నుంచి రూ.790 పలికింది. అన్ని రకాల పన్నులు, రవాణాతో కలిపి జిల్లాకు వచ్చేసరికి వ్యాపారి లాభంతో కలుపుకొని జిల్లాలో విక్రయిస్తున్నారు. ప్రస్తుతం నగరంలోని రైతుబజారులో రూ.60కి విక్రయిస్తున్నారు. డిమాండ్‌కు తగ్గట్టు సరఫరా లేకపోవడమే ధరలు పెరగడానికి ప్రధాన కారణమని హోల్‌సేల్ మార్కెట్ వ్యాపారులు చెబుతున్నారు.

**వంటనూనెపై సుంకం**

ఈ ధరలకు ఊతమిచ్చేలా వంటనూనె ధరలపై కేంద్రం సుంకం పెంచడంతో కేజీపై రూ.20 నుంచి 30 వరకు పెరిగాయి. ముడి పామాయిల్, సోయాబిన్, సన్‌ఫ్లవర్ నూనెలపై 20 శాతం దిగుమతి సుంకం విధిస్తూ కేంద్ర ప్రభుత్వం గత నెల 14న ప్రకటించింది. ఇప్పటివరకు వీటిపై సుంకం లేదు. శుద్ధిచేసిన పామాయిల్, సోయాబిన్, సన్‌ఫ్లవర్ నూనెల దిగుమతిపై ప్రస్తుతం ఉన్న 12.5 సుంకాన్ని 32.5 శాతానికి పెంచారు. దిగుమతి సుంకం అమలు ప్రకటన వెలువడిన తర్వాత వంట నూనెల ధరలు పెంచేశారు. కేంద్ర ఆహార మంత్రిత్వశాఖ ప్రకటన ప్రకారం తక్కువ సుంకంతో దిగుమతి చేసుకున్న వంట నూనెలు సుమారు 30 లక్షలు టన్నుల వరకు ఉంది. ఇది దేశంలో 50 రోజులుకు సరిపడ వంట నూనె. అయినా తక్కువ సంకంతో దిగుమతి చేసుకున్న వంట నూనెలను లీటర్‌కు రూ. 20 నుంచి రూ.30 పెంచి విక్రయిస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో ప్రోసెసెంగ్ చేసిన వంటనూనె బ్లాక్ చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ఇటీవల ప్రాంతీయ విజిలెన్స్ అధికారులు శ్రీకాకుళం, విజయనగరం, మన్యం జిల్లాలో తనిఖీలు నిర్వహించి వంట నూనెల ధరలు పెంపు, నిల్వలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. ప్రస్తుతం జిల్లాలో వంట నూనె డిమాండ్ మేరకు సప్లై లేదని చెప్పి వ్యాపారాలు లీటర్‌పై రూ.20 నుంచి రూ.30 పెంచి విక్రయిస్తున్నారు.

## కోర్కెలు తీర్చే కల్పవల్లి కొత్తమ్మ తల్లి

(సత్యంన్యూస్, టెక్కలి)

ఉత్తరాంధ్ర ఇలవేల్పు, భక్తుల కోరికలు తీర్చే కల్పవల్లి కొత్తమ్మ తల్లి అమ్మవారిని గురువారం జనసేన నాయకులు ప్రముఖ వైద్యనిపుణులు డాక్టర్ దానేటి శ్రీధర్ దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మవారు దుష్ట శిక్షణ శిష్ట రక్షణ చేసి భక్తులకు సుఖశాంతులు ప్రసాదించాలని ఆకాంక్షించారు. కొత్తమ్మ తల్లి అమ్మవారి పండుగ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ఆనందదాయకమన్నారు. లోక కల్యాణం కోసం ఇటువంటి ఉత్సవాలు నిర్వహించడం ఎంతైనా అవసరం అన్నారు. ప్రతిరోజు ఉత్తరాంధ్ర ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకోవడం జరుగుతుందన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం అభినందనీయమని అన్నారు





ఆశ్వీయుజ శుద్ధపాడ్యమి సందర్భంగా బాకర్‌సాహెబ్‌పేటలో గల దుర్గామహాలక్ష్మి దేవాలయంలో అమ్మవారు స్వర్ణ అలంకృత దుర్గా మహాలక్ష్మి దేవిగా దర్శమనిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు సామూహిక కుంకుమార్చనలు, సుగంధ ద్రవ్యాలతో, 100 లీటర్ల పాలతో, వివిధ రకాల పండ్లరసాలతో అభిషేకం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు తెన్నేటి సునీల్‌శర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో ఎస్‌విడి మురళి, ఆలయ కమిటీ సభ్యులు మండల మన్మధరావు, సొంగల గణేష్, బానాల కృష్ణ, లావేటి శ్యాంసుందర్, సేవా దళ్ సభ్యులు పద్మ రవళి కళ్యాణి శ్రీలక్ష్మి స్వప్న, అందవరపు మేనక తదితరులు పాల్గొన్నారు. – సత్యంన్యూస్, శ్రీకాకుళం



## మొండేటివీధిలో దేవీనవరాత్రులు ప్రారంభం

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

మొండేటివీధిలో వెలసిన లలితా దేవి అమ్మవారి ఆలయంలో దేవీ నవరాత్రి మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా శ్రీ లలితా దేవి అమ్మవారు బాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో దర్శనమిచ్చారు. అమ్మవారిని పెద్దసంఖ్యలో భక్తులు దర్శించుకున్నట్లు మొండేటివీధి శ్రీ షిర్డీసాయి సేవా సంఘం తెలిపింది.

## కూటమి పాలనలో అన్ని వర్గాలకూ అన్యాయం

(సత్యంన్యూస్, పాతపట్నం)



ప్రజలకు మాయమాటలు చెప్పి అబద్ధపు హామీలిచ్చి అడ్డగోలుగా అధికారాన్ని కైవసం చేసుకున్న కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలనలోనే పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. ఈమేరకు ఆమె విలేకరులతో గురువారం మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన కేవలం 3 నెలల్లోనే 22వేల కోట్లు అప్పు చేశారని, గత ప్రభుత్వంలో అభివృద్ధి లేదంటూ విష ప్రచారం చేస్తున్న కూటమి ప్రభుత్వం తమ 100 రోజుల పాలనలో ప్రజలకు చేసిన మేలు ఏమిటని ఆమె ప్రశ్నించారు. పేదలు కష్టపడి పనిచేసి సంపాదించుకొనే డబ్బులు నిత్యవసర సరుకులు కొనుక్కోవడానికే సరిపోతున్నాయని, హామీల అమలులో సంపూర్ణంగా విఫలమైందే కాకుండా నిత్యవసర వస్తువల ధరలు అధికంగా పెరుగుతుండడం వలన సామాన్య పేద ప్రజలు, రోజువారీ కూలీ చేసుకుని బతికేవారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వ హయాంలో పార్టీలకు అతీతంగా సేవలందించిన వలంటీర్ల వ్యవస్థను విపక్ష నాయకులు గతంలో తప్పుపట్టి, ఎన్నికలు వచ్చేసరికి అధికారం కోసం వారిని కొనసాగిస్తామని చెప్పడమే కాకుండా, రూ.10వేలు గౌరవ భృతి ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక ఆ విషయాన్ని విస్మరించిందన్నారు. ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పని చేస్తున్న 15వేల మంది కార్మికుల ఉద్యోగాలను అర్ధంతరంగా తొలగించడం దారుణమన్నారు. 100 రోజుల పాలన వైఫల్యాలను డైవర్ట్ చేయడానికి కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవారి లడ్డుపై అసత్య ఆరోపణలకూ వెనుకాడలేదని దుయ్యబట్టారు. సూపర్ సిక్స్ పేరుతో హామీలను ఇచ్చి వాటిని విస్మరిస్తూ ప్రజలను మోసం చేస్తున్న చంద్రబాబు ప్రభుత్వంపై త్వరలోనే ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు.

## 4న జిల్లాకు కమిషన్ సభ్యులు సీతారాం

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం ఈనెల 4న జిల్లా పర్యటనకు వస్తున్నట్టు కమిషన్ కార్యదర్శి ఎన్.పద్మజ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు కలెక్టర్‌తో బాలలహక్కుల పరిరక్షణ, సమస్యలపై భేటీ కానున్నారని తెలిపారు. అనంతరం 11 గంటలకు ఎస్పీతో, మధ్యాహ్నం 12గంటలకు ఆర్టీసీ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో జిల్లాలో పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల పెండింగ్ బస్‌లు, ఆర్టీసీ కాంప్లెక్స్‌ల్లో తల్లిపాల కేంద్రాలు ఏర్పాటుపై డిపో మేనేజర్లతో నిర్వహించనున్న సమీక్ష సమావేశంలో పాల్గొనున్నారని తెలిపారు. మధ్యాహ్నం ఒంటిగంటకు జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో దివ్యాంగ బాలలకు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలపై జరగనున్న సమీక్షలో పాల్గొంటారని తెలిపారు. మధ్యాహ్నం 3గంటలకు జిల్లా ఇంటర్మీడియట్ ఆర్.ఐ.ఓ నేతృత్వంలో బాలల హక్కుల పరిరక్షణలో జిల్లా కళాశాలల యాజమాన్యాలు, ప్రిన్సిపాళ్ళ పాత్రపై జరగనున్న అవగాహనా కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు.

## జనసైనికుడుకి పరామర్శ

(సత్యంన్యూస్,ఆమదాలవలస)



రోడ్డు ప్రమాదంలో గాయపడిన నిమ్మతొర్లాడ జన సైనికుడు గులివిందల ప్రశాంత్‌ను నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహన్‌రావు కార్యకర్తలతో కలిసి గురువారం పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జనసేన సభ్యత్వ నమోదు కావడంతో ప్రశాంత్‌కు ప్రమాద భీమా అందజేసేలా చర్యలు చేపడతామని తెలిపారు. పరామర్శించిన వారిలో పొట్నూరు ప్రసాద్, పేడాడ నర్సింగరావు, చేపేన మన్మధరావు మరియు స్థానిక టిడిపి నాయకులు ఉన్నారు.



రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడును ఏపి సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మన్నే సుబ్బారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో కలిసిన మన్నే మంత్రికి పుష్పగుచ్చం ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు.
– సత్యంన్యూస్, టెక్కలి

## స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలి

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

పోరాటాల ద్వారానే విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ జరగకుండా రక్షించుకోగలమని వక్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. అఖిలపక్ష రైతు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఏడురోడ్ల కూడలి వద్ద మూడో రోజు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ 32మంది ప్రాణదానాలతో, వామపక్ష ఎంపీ, ఎమ్మెల్యేల రాజీనామాలతో ఏర్పడిన వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ఏ ఒక్కరి సొత్తు కాదన్నారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ జరిగినట్లయితే రాష్ట్రంలో, దేశంలో యువత రోడ్డు పాలవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే దేశంలో నిరుద్యోగం 45 ఏళ్ళ కనిష్టస్థాయికి పడిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేస్తే దేశంలో నిరుద్యోగం మరింత పెరుగుతుందన్నారు. అధికారంలోకి రాకముందు రైతులకు మద్దతు ధర కల్పిస్తామని నమ్మబలికి నట్టేట ముంచిందన్నారు. మూడు నల్ల వ్యవసాయ చట్టాలు తీసుకొచ్చి తన మార్క్ చూపి రైతులను మోసం చేసిందని తెలిపారు. దేశవ్యాప్తంగా రైతులు ఉక్కుదీక్షతో దేశ రాజధాని ఢిల్లీని చుట్టుముట్టడంతో నల్లచట్టాల విషయంలో తోకముడిచిందని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం ఏడాదికి కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఉన్న ఉద్యోగాలు ఊడపీకుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీక్షలను కౌలు రైతు సంఘం నాయకులు బి.కృష్ణమూర్తి పూలమాలలు వేసి ప్రారంభించారు. నిరాహార దీక్షలకు మద్దతుగా వైకాపా రైతు విభాగం జోనల్ అధ్యక్షులు జి.రఘురాం, డీసీసీ అధ్యక్షులు ఎ.కృష్ణ, నాయకురాలు ఈశ్వరి, సిఐటియు టౌన్ కన్వీనర్ ఆర్.ప్రకాశరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.చంద్రరావు, కె.మోహన్ రావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జి.సింహాచలం, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి.రమణ, పి.ప్రసాదరావు, పట్టణ పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ ఎం.గోవర్ధనరావు, వైకాపా కార్మిక విభాగం నాయకులు ఎస్.వెంకట్రావు, వైసిపి నాయకులు ఆర్.శంకరరావు, ప్రజానాట్యమండలి నాయకులు ఎస్.శ్రీనివాసరావు, సి.హెచ్. రామచంద్రరావు, రైతు సంఘ నాయకులు టి.నందోడు, యు.రాజేష్, కె.అప్పన్న, జి.కృష్ణ, కె.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.



## లలితాదేవి మాలధారణ



(సత్యంన్యూస్, ఎచ్చెర్ల)

తమ్మినాయుడుపేట అమ్మా సంస్థాన్ ప్రాంగణంలో ఉన్న శ్రీ లలితా త్రిపురసుందరీ దేవి ఆలయంలో గురువారం లలితాదేవి మాల ధారణ నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త సాగి శ్రీనివాసరాజు నేతృత్వంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీపాద సురేష్ శర్మ సహాయ అర్చకులు నవీన్ శర్మలు భక్తులకు మాలాధారణ చేశారు. దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా తొమ్మిదిరోజులపాటు దేవీ పూజలు, సాంస్కృతిక, భజనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ధర్మకర్త తెలిపారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు. తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## శర్వాణిలో క్యారేజీల వితరణ

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

అరసవల్లి రోడ్‌లో గల శర్వాణి విద్యాలయంలో సంస్థల అధినేత అంధవరపు సూరిబాబు ఆధ్వర్యంలో ఆటోడ్రైవర్లకు క్యారేజీల వితరణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ ఆటో, బస్సుడ్రైవరు, క్లీనర్లు సకాలంలో క్షేమంగా విద్యార్థులను పాఠశాలకు తీసుకురావడాన్ని తమ బాధ్యతగా భావించి వృత్తిపరమైన సేవలను అందిస్తున్నారన్నారు. నిత్యం పాఠశాలకు తీసుకురావడమే కాకుండా ప్రాజెక్టు డే, ఎక్స్కర్షన్స్, ఫీల్డ్ ట్రిప్స్, ఈవెంట్స్, స్పెషల్ స్టడీఅవర్స్ సమయంలో వారి సేవలు ఎంతో ఉపకరిస్తున్నాయన్నారు. వారి సేవలను గుర్తించి వారికి ఉపయోగపడే విధంగా క్యారేజీలను బహుమతిగా ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం పలువురు డ్రైవర్లు మాట్లాడుతూ డ్రైవర్ల చేత సేవ చేయించుకోవటమే చూశాం కాని తమ సేవలను గుర్తించి గౌరవించడం సూరిబాబు పెద్దమనసుకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కరస్పాండెంట్ ఎ.ఆంజనేయులు, హెడ్మిస్ట్రెస్ డాక్టర్ కె.రేఖ, ఉపాధ్యాయులు, డ్రైవర్లు పాల్గొన్నారు.



## ఏపీజీవీబీ సేవలు భేష్

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు సేవలు సంతృప్తికరంగా ఉన్నాయని ఎమ్మెల్యే గొండు శంకర్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు ఎంప్లాయిస్ యూనియన్, ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు సంయుక్తంగా బుధవారం శ్రీకాకుళం నగరంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకును నేషనల్ రూరల్ బ్యాంకుగా నామకరణం చేయాలనే ప్రతిపాదన సముచితమన్నారు. బ్యాంక్ అధికారులు బ్యాంకు ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను వివరించారు. శ్రీకాకుళం జిల్లాలో 90కి పైగా బ్రాంచ్‌లు కలిగిన ఏకైక సంస్థ ఏపీజీవీబీ అని బ్యాంకు అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




























# ప్రథమ వర్ధంతి

మంచితనం మూర్తీభవించిన మానవతామూర్తి,
అందరినీ ఆదరించే ఆదర్శమూర్తి,
దయాగుణ సంపన్నులు,
మమతానుబంధాలు మాకు నేర్పించి
మా అందరికీ ప్రేమానురాగాలు, ఆప్యాయతలు పంచే
మీరు మాకు ఆదర్శం. మీ నడతే మాకు మార్గనిర్దేశం..
మీ స్మృతులే మా జీవన గమనం.. కుటుంబ ఉన్నతికి శ్రమించి
మా జీవితాలకు పూలబాట వేసిన మీరు
మా నుండి దూరమై నేటికి ఏడాది గడిచినను
మీ మధుర జ్ఞాపకాలు మా మదిలో పదిలం..
మీ దివ్య ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ..

## కీ॥శే॥ రెడ్డి రామమూర్తి గారు, B.Sc., B.A.

26-11-1945 15-10-2023

**శ్రీ శివప్రియ గ్రూపు అధినేత**

బలగ, శ్రీకాకుళం

తమ్ముడు:

## రెడ్డి చిరంజీవులు

**భార్య : లేటు చిన్నమ్మడు (జానకి)**

కుమార్తె : రెడ్డి భార్గవి జ్యోతి BBM, LLB

మనుమరాలు : ఆద్య నయని

కుమారుడు : రెడ్డి శివన్నారాయణ B.Tech, MBA

**తమ్ముడు కుటుంబం:**

రెడ్డి చిరంజీవులు - భానుమతి
డాక్టర్ శివరామకృష్ణంనాయుడు MBBS, MDHM
డాక్టర్ కాత్యాయని దేవి MBBS, MD (Gen Med)

**అన్నయ్య కుటుంబం:**

రెడ్డి అసిరినాయుడు - (లేటు) చిట్టెమ్మ
మెండ పద్మావతి - సుదర్శనరావు
వినయ్‌కుమార్ B.Tech, డా॥ నవీన్ కళ్యాణ్ MBBS
రెడ్డి లక్ష్మీనాయుడు - విజయలక్ష్మి
నీహారిక, హిమేష్‌నాయుడు
రెడ్డి సురేష్ నాయుడు - అనుపమ
అనఘ
రెడ్డి హరీష్‌నాయుడు - లావణ్య
వెన్నెల, జోగేంద్రసాయి

**చెల్లెలు కుటుంబం:**

ఇప్పిలి జయమ్మ - (లేటు) గణపతిరావు
రెడ్డి భానుమతి - రెడ్డి చిరంజీవులు
ఇప్పిలి రవి - లక్ష్మి
గణేష్ IIT, ఖగేష్ IIT
ఇప్పిలి వేణుగోపాల్‌రావు - మాధురి
జయప్రకాష్ B.Tech, శివానీ
ఇప్పిలి ఆంజనేయ ప్రసాద్ - చంద్రిక
గణపతిరావు, జయహాసిని

**చెల్లెలు కుటుంబం:**

దుంగ కాంతమ్మ - (లేటు) నీలకంఠరావు
సాధు రేవతి - సాధు వైకుంఠరావు
డాక్టర్ సౌమ్య MBBS, హర్షవర్ధన్ B.Tech
దుంగ ధనుంజయరావు - మాధురి
శ్రుతిక, షణ్ముఖ నీలకంఠేశ్వర్
దుంగ భాస్కరరావు - మాధవి
కార్తికేయ, శశిధర్

**చెల్లెలు కుటుంబం:**

సాధు సరస్వతి - సూర్యదాస్
సాధు వెంకట కిరణ్‌దాస్ - దివ్య
శౌర్య, చేతన్ ఆదిత్య
సాధు వెంకట కాంతిదాస్

**చెల్లెలు కుటుంబం:**

పొన్నాన సరోజ - (లేటు) రామచంద్రరావు
పొన్నాన దుర్గాసాత్విక
పొన్నాన దుర్గాసంకేత్

Printed by N.V.S. prasad, at Srikakulam and published by SATYAM PRINTERS, plot No. 8, Santamma colony, Srikakulam- 532001, Andhrapradesh on behalf of SANCHALANA SAYANKALA PATRIKA SATYAM, Srikakulam. Editor N.V.S. Prasad, Srikakulam, Andhra Pradesh. APTEL No. 2005/17967. Postal Reg. No. D/RNP/SKL-12/12-15.